ఓటుహక్కుపై అవగాహన



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఓటుహక్కుపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఓటుహక్కు ప్రాధాన్యతను తెలిపే వాల్‌పోస్టర్లను వివరించారు. కార్యక్రమంలో ఆర్వో శ్రీధర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సదర్ సంబరాలు



సంబరాల్లో పాల్గొన్న నాయకులు, గ్రామపెద్దలు

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని నస్తీపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి సదర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దున్నపోతులను అలంకరించి ఆటపాటలతో సంబురాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గిరుకల ఎల్లయ్య, గొల్ల, కుర్మలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): పటాన్‌చెరు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్‌కు మద్దతుగా సోమవారం జిన్నారంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే

- బీఆర్‌ఎస్ పాలన దేశానికి ఆదర్శం
- గొల్ల, కుర్మల అభ్యున్నతికి కృషి
- నవరత్నాల హామీలను అమలు చేస్తా
- బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం పూర్తిగా అంధకారమవుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని గోకుల్‌నగర్‌లో ఆదివారం రాత్రి యాదవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో యాదవుల సంక్షేమానికి నిధులు కేటాయించి సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, సపానదేవ్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, శ్రీకాంత్ గౌడ్, పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, యాదవ సంఘం ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



జిన్నారంలో రోడ్‌షో నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు



పటాన్‌చెరు: యాదవ సంఘం సమ్మేళనంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి, నాయకులు

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

పటాన్‌చెరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ సపానదేవ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని రాఘవేంద్రకాలనీలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాబుల్‌రెడ్డి, కార్మిక సంఘం నాయకులు భిక్షపతి, వెంకట్‌రావు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

1200 మంది ప్రాణాలను బలిగొన్నారు

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్‌ను నమ్మి అధికారమిస్తే 1200 మంది ప్రాణాలను బలిగొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి విమర్శించారు. జిన్నారం మండల పరిధిలోని జగంపేట, పెద్దమ్మగూడెం, జిన్నారం, ఊట్ల, సోలక్‌పల్లి, రాళ్లకత్వా, శివనగర్, ఇమామ్ నగర్, మంగంపేట గ్రామాల్లో సోమవారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ 60ఏళ్ల పాటు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసింది ఏమీలేదని ఎద్దేవా చేశారు. జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, నాయకులు వెంకటేష్‌గౌడ్, పార్టీ అధ్యక్షుడు రాజేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధే మా తారకమంత్రం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అభివృద్ధే మా తారకమంత్రమని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. భారతినగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో ఆదివారం రాత్రి సమావేశం నిర్వహించారు. బీజేపీ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, సోహైల్ కలిసి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను గెలిపించండి

పటాన్‌చెరు టౌన్: నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని బండ్లగూడ, నేతాజీనగర్ కాలనీలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్ రెడ్డికి మద్దతుగా మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, డివిజన్ అధ్యక్షుడు అఫ్జల్ తదితర నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ యూనియన్‌సభ్యులతో భేటీ

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని జీటీఎస్ పరిశ్రమ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులతో పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీఆర్‌ఎస్ నేత గడీల శ్రీకాంత్‌గౌడ్‌తో సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ఉండాలని యూనియన్ సభ్యులను కోరగా సానుకూలంగా స్పందించి మద్దతు ఇస్తామని హామీనిచ్చినట్లు శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి



బండ్లగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి

క్లుప్తంగా

16 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 16మంది వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శని, ఆదివారాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 16 మందిని అదుపులోకి తీసుకొని సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 13 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా, మరో ఇద్దరికి రూ.3 వేలు, ఒకరికి 5వేల చొప్పున జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పటాన్‌చెరు టౌన్: 16 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్‌పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట ఓ హోటల్‌లో రాజు అనే వ్యక్తి మద్యం విక్రయిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం రావడంతో సోమవారం ఎస్‌ఐ మల్లయ్య సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 16 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు బుద్ధి చెప్పండి

జహీరాబాద్: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ప్రజలు బుద్ధి చెప్పాలని బీజేపీ అభ్యర్థి రాంచందర్ రాజనర్సింహా అన్నారు. మొగుడంపల్లి మండలంలోని గుడ్‌పల్లి, ఔరంగ్‌నగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లను ఓడించి బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, వీరారెడ్డి పాల్గొన్నారు.

పనిచేసే వారికే పట్టం కట్టండి

- బీఆర్‌ఎస్‌నే గెలిపించండి
- కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

జహీరాబాద్: ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని 1, 2, 3, 4వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించానని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలవగానే అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్ ఫరీద్, నాయకులు సుధీర్‌కుమార్, దత్తాత్రి, మోతిరాం, మంజుల పాల్గొన్నారు. శ్రీకాంత్‌రెడ్డి, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

మండలంలోని రాయిపల్లి(డి) గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆ పార్టీ అభ్యర్థి మాణిక్‌రావు కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఏసురత్నం, తట్టు నారాయణ, గోవర్ధన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



ఝరాసంగం: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

సీఎం సభాస్థలి ఏర్పాట్ల పరిశీలన

జహీరాబాద్: ఈ నెల 23న నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ పరిశీలించారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

ఝరాసంగం(జహీరాబాద్): బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆపార్టీ అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. మండల పరిధిలోని సిద్ధాపూర్, వనంపల్లి, ఎల్గోయి, చీలపల్లి తండా, భోజ్యా నాయక్ తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, ప్రజాప్రతినిధులు, నాయకులు హఫీజ్, విజయేందర్ రెడ్డి, నర్సింహులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

జహీరాబాద్ టౌన్: బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు తరఫున సోమవారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పస్తాపూర్‌లో పార్టీ నాయకులు పురుషోత్తంరెడ్డి, ఆశోక్‌రెడ్డి, రాజశేఖర్, నిసార్, రాజు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. అదేవిధంగా మొగుడంపల్లి మండలంలోని ఇప్పెపల్లి గ్రామంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు మామిడ్గి మల్‌శెట్టి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీయాగం

జహీరాబాద్ టౌన్: పట్టణంలో మంగాపురంలో చండీ మహాయజ్ఞంను వేదోక్తంగా నిర్వహించారు. నిర్వాహకులు రాజుపటేల్ ఆధ్వర్యంలో బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి 108 వైరాగ్య శిఖామణి అవధూత దత్తగిరి మహారాజ్ ఆశీస్సులతో యజ్ఞం ప్రారంభమైంది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు యజ్ఞంలో పాల్గొని ప్రత్యేపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ధనసిరి హిరేమఠ్ పీఠాధిపతి విరేశ్వర శివాచార్య, రంజోల్ ఆశ్రమ పీఠాధిపతి రాచయ్యస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



జహీరాబాద్: బీఆర్‌ఎస్‌లో చేర్చుకుంటున్న మాణిక్‌రావు



జహీరాబాద్ టౌన్: పస్తాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కాంగ్రెస్‌లో చేరికలు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం ఎంపీటీసీ-1 సభ్యురాలు లావణ్య తన అనుచరులతో కలిసి సోమవారం బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ జిన్నారంలో బీఆర్‌ఎస్ నేతల తీరు సరిగాలేదన్నారు. సొంత నిర్ణయాలతో పార్టీలో పనిచేస్తున్న వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. పటాన్‌చెరులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాటా శ్రీనివాస్‌గౌడ్ గెలుపునకు కృషి చేస్తానన్నారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, యువకులు కాటా శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డె కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో..

నారాయణఖేడ్: మండల పరిధిలోని నాగాపూర్ సర్పంచ్ పుండ్లిక్, కంగ్టి మండలం దామర్‌గిద్ద మాజీ సర్పంచ్ కిషన్‌రావుతో పాటు పలు గ్రామాల నాయకులు బీఆర్‌ఎస్ నుంచి ఖేడ్ అభ్యర్థి సంజీవరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు సురేశ్‌షెట్కార్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి సతీమణి అనుపమరెడ్డి, కూతురు స్పందనారెడ్డి పాల్గొన్నారు. అనంతరం నెహ్రూనగర్, శాస్త్రీనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

వాహనాల తనిఖీ



కొల్చారం(నర్సాపూర్): ఎన్నికల వేళ పోలీసులు వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. సోమవారం మండలంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్‌ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి జరిమానా విధించారు.

నేడు అక్షయ నవమి వ్రతం

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాదిలోని జ్యోతిర్ వాస్తు విద్యాపీఠంలో ఈనెల 21న అక్షయ నవమి వ్రతాన్ని నిర్వహించనున్నట్లు పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వరశర్మ సిద్ధాంతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2వేల రాగి వృక్షాలకు మహిళలు పూజలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆయా ప్రాంతాల భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బీఎస్పీని గెలిపించండి

కోహీర్(జహీరాబాద్): సమర్థుడైన నాయకుడిని ఎన్నుకొంటేనే అభివృద్ధి సాధ్యమని బీఎస్పీ అభ్యర్థి జంగం గోపి అన్నారు. మండల పరిధిలోని బిలాల్‌పూర్ గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తజన సంద్రంగా శివాలయాలు

పటాన్‌చెరు టౌన్: కార్తీకమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పాత టోల్‌గేట్ సమీపంలోని రామలింగేశ్వర ఆలయం, జేపీ కాలనీలోని ఉమామహేశ్వర ఆలయం, చైతన్యనగర్ కాలనీలోని మహదేవుని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



పూజలు చేస్తున్న భక్తులు

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా



అల్లాదుర్గం(మెదక్): గడిపెద్దాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్

బీఆర్‌ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్

రేగోడ్(మెదక్): కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో తనను మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అందోల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ ప్రజలను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని మర్పల్లి, రేగోడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన క్రాంతి కిరణ్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలో అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మునిపల్లి(జోగిపేట): మండల పరిధిలోని పెద్ద చెల్మెడలో బీఆర్‌ఎస్ శ్రేణులు బీఆర్‌ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ ప్రభు పటేల్, ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణతో పాటు శంకర్, సుధాకర్, మైబు పటేల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

జోగిపేట(అందోల్): అందోల్ - జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో చంటి క్రాంతి కిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు శ్రీధర్ నాయకులు శివ శేఖర్, వీరభద్రరావు, జగన్ మోహన్‌రెడ్డి, లక్ష్మణ్, పడిగే సత్యం, రవీందర్ గౌడ్, ఉల్వాల వెంకటేశం, శంకర్, సునీల్ కుమార్, విజయ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తాం

- స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- బీఆర్‌ఎస్‌పై వ్యతిరేకతతోనే చేరికలు
- ఎమ్మెల్యే మాణిక్‌రావు మెతక వైఖరితోనే నిధుల మళ్లింపు
- కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్

కోహీర్(జహీరాబాద్): కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తామని ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ అన్నారు. కోహీర్ మండల పరిధిలోని సిద్ధాపూర్, గొడిగార్‌పల్లి, పర్సపల్లి, బడంపేట, మనియార్‌పల్లి, బిలాల్‌పూర్, పైడిగుమ్మల్, నాగిరెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గంలో ఉన్న కర్మాగారాల్లో స్థానికులకు 80శాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ హయాంలో గీతారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు జహీరాబాద్ ప్రాంతానికి నిమ్జ్ మంజూరు చేయించారని గుర్తు చేశారు. అయితే ఎమ్మెల్యే మాణిక్‌రావు మెతకవైఖరితో మంత్రి హరీశ్‌రావు నిధులను మళ్లించి సిద్దిపేట అభివృద్ధికి వాడుకొంటున్నారని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి దివంగత బాగారెడ్డి హయాంలో ఈ ప్రాంత రైతుల కోసం ఏర్పాటు చేసిన చెక్కర కర్మాగారాన్ని అమ్ముకోవడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



కోహీర్: కాంగ్రెస్‌లో చేరిన మహిళలు, నాయకులతో ఆ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లన్నపటేల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ రాచయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రియాజ్, మాజీ ఎంపీపీ షౌకత్ అలీ, ఎంపీటీసీలు అనిల్, శెట్టినాయక్, నాయకులు శంశేర్‌అలీ, శ్రీనివాస్‌గౌడ్, గొని శివకుమార్, కిష్టారెడ్డి, రాజ్‌కుమార్, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బీఎస్పీ నేతల చేరిక

జహీరాబాద్: బీఎస్పీ జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు అలెగ్జాండర్ ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలతో పాటు బీఆర్‌ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌పై నమ్మకం లేకనే భారీగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కండెం నర్సింహులు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్: పార్టీలో చేరిన నాయకులతో కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

ముమ్మరంగా ప్రచారం



ఝరాసంగం(జహీరాబాద్): కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. ఝరాసంగం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంత్‌రావు పాటిల్ మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం నర్సాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ వార్డుసభ్యుడు రమేష్ కాంగ్రెస్లో చేరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌శంకర్ పాటిల్, నాయకులు సంఘన్న ముదిరాజ్, పెంటయ్య, అష్రఫ్‌అలీ, వాహద్‌అలీ, అన్సార్, మున్నా, రుద్రయ్యస్వామి, ఇస్మాయిల్, సంగమేశ్వర్, తుకారం, శంకర్, ఇస్రాహుల్, బక్కప్ప, మోహన్, నర్సింహులు, నర్సప్ప, శ్రీనివాస్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.